## సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 29 జూన్, 2025 | పేజీలు :08


# విద్యార్థులకు చేయూత

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో స్కూల్ బ్యాగులు, ఇతర విద్యాసామాగ్రి అందించడం గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థి దత్తత కార్యక్రమంలో భాగంగా స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ధర్మపురి, బీర్పూర్ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 650 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయులు గొల్లపెల్లి గణేష్ నేతృత్వంలోని మిత్రబృందం సామాజిక వేదిక ద్వారా దాతలు,విద్యాభిమానుల ద్వారా నిధులు సేకరించి పేద విద్యార్థులకు బ్యాగులు,అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని, 2014 లో ప్రారంభించిన విద్యార్థి దత్తత కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 3200 మంది విద్యార్థులకు బ్యాగులు అందించడం ఆదర్శనీయమన్నారు. చక్కటి విద్యాబోధనతో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యక్రమాలలోనూ పాలు పంచుకోవడం అందరిలో స్ఫూర్తిని నింపుతిన్నదన్నారు. ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సాగు,త్రాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. విద్యావేత్తల నిలయమైన ధర్మపురి నుండి తాను శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తుండటం తన అదృష్టమన్నారు.కోరిన కోర్కెలు తీర్చే శ్రీ లక్ష్మి నృసింహుడు కొలువై ఉన్న ధర్మపురి క్షేత్రాన్ని అవసరమైన నిధులు తీసుకొచ్చి గొప్ప టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతానని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము,విద్యార్థి దత్తత కార్యక్రమ కన్వీనర్ గొల్లపెల్లి గణేష్, ఎంఈఓ ఎస్.సీతా లక్ష్మి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్,నాయకులు ఎస్.దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, సంగ నర్సింహులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి
## ప్రభుత్వం కట్టుబడి ఉంది

### సిసి రోడ్డు పనులకు శంకుస్థాన చేసిన ఎమ్మెల్యే, 'సుడా' చైర్మన్

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ బైపాస్‌రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు 5 ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పది లక్షల రూపాయల సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని సైతం అభివృద్ధి చేస్తామని, అక్కడ సమస్యలేమైనా ఉంటే సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.



## దూపల్లి గేట్-రెంజల్ రహదారిపై
# ప్రమాదాల గుబులు



2 లో

గుంతలమయం రోడ్డు
వాహనదారులకు తిప్పలు

# సెంట్రల్ లైటింగ్‌ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో కొన సాగుతున్న కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పను లను అద్భుతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో సెంట్రల్ లైటింగ్ పనులను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం పనులు మాత్రమే మంజూరయ్యాయని, నిధులు మంజూరీ కాకపోవడంతో పనులు నిలిచిపోయి ప్రజ లకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయన్నారు. ఈ పరిస్థి తుల్లో ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సెంట్రల్ లైటింగ్



పనులకు నిధులు మంజూరును యుద్ధప్రాతిపదిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరీ చేయించామ న్నారు. కొనసాగుతున్న పనుల్లో జాప్యం జరగవద్దని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరగా నెలన్నర కాలంలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. రూ.35 కోట్లతో చేపట్టిన ఈ పనులు సుందరంగా పూర్తి చేస్తూ పనుల్లో నాణ్యతను కొనసాగించే విధంగా చర్యలు చేప ట్టాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరు మాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ముద్ద సాని రంగన్న, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చంద్ర, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్, గుంటి స్వరూప, కడారి శంకర్, మచ్చ రమేష్, తోడేటి దేవిద్, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్‌లున్నారు.

# మీ సేవలు అభినందనీయం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులురాజిరెడ్డి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** బదిలీ పై వెళ్తున్న వీర్నపల్లి మండల ఎస్ఐ ఎల్లయ్య గౌడ్‌ను బిఆర్ఎస్ మండ ల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి శాలువతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల కేంద్రానికి వారు అందించిన సేవలు అభినందనీయమని, శాంతి భద్రతల విష యంలో విశిష్టంగా కృషి చేశారని కొనియాడారు. అనంతరం నూతనంగా నియమితులైన ఎస్ఐ లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలిపారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం తో పాటు బిఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# దేశానికి పివి సేవలు చిరస్మరణీయం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** భారతదేశానికి ప్రధానిగా ఉన్న కాలంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షురాలు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాటి పర్తి విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి అన్నారు. పీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. హైదారాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మాజీ ప్రధానమంత్రి భారతరత్న పీవి నర్సింహారావు జయంతి కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షు రాలు మొగిలి సునీతరావు అధ్యక్షతన జరుగగా విజయ లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రగతిని మా ర్చిన మహానేత పీవి నర్సింహరావు అని కొనియాడారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ఆయన దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాల్లు కర్ర సత్య, ప్రసన్నరెడ్డి, నాగిరెడ్డి, రజిత ఉన్నారు.

# దూపల్లి గేట్-రెంజల్ రహదారిపై ప్రమాదాల గుబులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** దూపల్లి గేట్ నుంచి రెంజల్, షాటాపూర్, కందకుర్తి మీదుగా వెళ్లే ప్రధాన రహ దారి ప్రస్తుతం వాహనదారులకు ప్రాణసంకటం గా మారింది. ముఖ్యంగా ఇటీవలి కాలంలో ఈ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు ద్విచక్ర వాహన దారులకు నిత్యం ప్రమాదకరంగా పరిణమిస్తున్నా యి. గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో లేదా వాటిలో పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయ ని, దీని వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రతిరోజు పనులకు వెళ్లి రాత్రి పది, పది కొండు గంటలకు తిరిగి వచ్చే ఉద్యోగులు, కూలీ లు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి భయపడుతు న్నారు. చీకట్లో గుంతలు కనిపించక తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నామని వారు వాపో తున్నారు. ఈ రహదారి గుంతలమయంగా మార డంతో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు కూ డా తీవ్రంగా దెబ్బతింటున్నాయని వాహనదారు లు చెబుతున్నారు. ఈ రోడ్డు మీదుగానే రెంజల్ మండల ఎమ్మార్వో కార్యాలయానికి అధికారులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రోడ్డు దుస్థితిపై ఎవ రూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసి రహదారిని మరమ్మత్తు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ స్యపై అధికారులు త్వరితగతిన స్పందించి ప్రమా దాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

## మంత్రి అడ్లూరికి 10వ వార్డు ప్రజల వినతి



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్ట ణంలోని 10 వ వార్డులో నిర్మిస్తున్న సెల్ టవర్ ను వెంటనే నిలిపివేయించాలని కోరుతూ సంబంధిత వా ర్డు ప్రజలు శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం అందించారు. భారీగా తరలివచ్చిన వార్డు ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరిని కలిసి సెల్ టవర్ నిర్మాణంతో వాటినుండి వెలువడే రేడి యేషన్ తో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు.వెంటనే స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లా డారు.ప్రజారోగ్యం పై ప్రభావం చూపే సెల్ టవర్ నిర్మా ణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు జక్కు రవీందర్, సంగి ఆనంద్, స్తంభంకాడి గణేష్, వొడ్నాల రాజన్న, చుంచుకాల కిష్టయ్య, చుంచుకాల కిషన్, గుర్రాల రాజేందర్ భారీ సంఖ్యలో మహిళలు ఉన్నారు.

# గిరిజన పథకాలపై అవగాహన సదస్సులు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం పి.యం.ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ మరియు జన భగీధరి అభియాన్ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలములో మద్ది మల్ల, గర్జనపల్లి గ్రామలు ఎంపిక అయినట్లు జిల్లా గిరి జన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ పథకం క్రింద గిరిజనుల వికా సానికి సామాజిక అభ్యున్నతి కొరకు వివిధ డిపార్టు మెంట్ల అధికారుల ద్వారా అమలు చేస్తున్న పథకముల గురించి తెలుపుటకు అవగాహన సదస్సులు జులై ఒకటి నుండి అయిదు వరకు నిర్వహిస్తున్నామని తెలియజే శారు. ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కిషాన్ క్రెడిట కార్డు, పియం కిషాన్, జన ధన అకౌంట్, జాబ్ కార్డు, కులము సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ కవరేజ్‌లకు సంబంధించి దరఖా స్తులను స్వీకరించి అర్హులైన వారికి అందించడం జరుగు తుందని, కావున మండలంలోని మద్దిమల్ల తండా, సీతారాం నాయక్ తండా, జవహార్‌లాల్ నాయక్ తండా లోని గిరిజన ప్రజలందరూ ఇట్టి అవకాశమును సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్‌సి, ఎస్‌టి శాఖ మంత్రి లక్ష్మణ్ సన్మానం

**ప్రజా పక్షం / మెట్ పల్లి :** మొదట్ల మొదటిసారిగా మంత్రి హోదాలో కోరుట్ల నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి శనివారం వచ్చిన సందర్భంగా టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, ఎర్రపూర్ మధు, నారయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి పత్రాలు లేనిదే ఇసుకకు నో పర్మిషన్

## తహసీల్దార్ సుజాత



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** పది రక ముల అనుమతి పత్రాలు లేనిదే ఇసు కకు పర్మిషన్ ఇచ్చేది లేదని తహసీ ల్దార్ సుజాత తెల్పి చెప్పారు.శనివారం మీడియాతో మాట్లాడారు.ఇసుకను తరలించే ట్రాక్టర్ యజమానులు నేటి నుండి అమలులో ఉంటాయని సూచ నలు చేశారు .ఇసుక రవాణా చేసేందు కు ధృవీకరణ పత్రాలు అవసరమన్నారు. డ్రైవింగ్ లైసెన్స్,ట్రాక్టర్ ఇంజన్,ట్రాలి పత్రం ,డ్రై వర్ వివరాలు,ఆదార్, యజమాని, ఇన్సు రెన్స్, ఫిట్‌నెస్, పొ ల్యూషన్, సెల్‌ఫోన్ నంబర్ ,కలెక్టర్ ఆదా రంతో కూడిన పదివేల డీడీలను తీసుకుని ఎల్లారెడ్డిపేట తహసీ ల్దార్ కార్యాలయంలో జూలై 15తారీఖులోపు సంప్రదింపు చేయా లని ఎమ్మార్వో సుజాత కోరారు.

# పోయిన చరవాణి అప్పగించిన ఎస్ఐ



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని నారాయణపూ ర్ గ్రామానికి చెందిన వ్యక్తి సెల్ ఫోన్ పోయిందని స్థాని కంగా ఉన్న ఎల్లారెడ్డిపేట ఠా ణాలో పిర్యాదు అయ్యాడు . కొత్తగా అధికార భాధ్యతలు స్వీకరించిన 24 గంటల వ్యవ ధిలోనే తాల్లపల్లి రాములుకు పోలీసులు చేదించి దొంగిలించబ డిన ఫోన్‌ను సీఇఐఆర్ సాంకేతికత ను ఉపయోగించి గుర్తించి చర వాణి ఎక్కడుందో తెలుసుకుని పట్టుకుని భాదితునికి ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి చరవాణిని అప్పచెప్పారు. రాములు ఎస్సై రాహుల్‌రెడ్డికి ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.కానిస్టేబుల్ 'సాయి,పోలీసు సిబ్బంది వెంట ఉన్నారు.

# బహుభాష కోవిదుడు పివి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** బహుభాష కోవిదుడు భారతరత్న పీవి నర్సింహారావుకు బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. శనివారం జడ్పీటీసీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి బీఆ ర్ఎస్ నాయకులు నివాళులు తెలిపారు,భారత దేశ మాజీ ప్రధాని పీవి ని కొనియాడుతూ మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు మాట్లా డారు. చిత్తశుద్ధి,కార్యదీక్ష ,వివేకం,మేదా సంపత్తి కారణమన్నారు. కార్యక్రమంలో సెస్‌డైరక్టర్ వర్సకృష్ణహరి,జబ్బార్,సీత్యానాయక్ ,జిడిశ్రీనివాస్ ,నమిలికొండ శ్రీను,రాజం,నర్సింహరెడ్డి,రాము ప లువురు ప్రతినిధులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తుతున్న ఎస్ఐకి ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మారుమూల ప్రాంతం అయిన వీర్నపల్లి మండలంలో ఎస్ఐగా విధులు నిర్వర్తించి, బదిలీ పై వెలుతున్న ఎల్లయ్య గౌడ్‌ను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా మాట్లాడుతూ తక్కువ సమయంలో అందరి అభిమానాలు పొంది, శాంతి భద్రతల విషయంలో ఎంతో కృషి చేసారని కొని యాడారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకొని, కీర్తి ప్రతిష్ట లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# చెట్లను నరికిన చోటే మళ్లీ మొక్కలు నాటుతున్నారు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా మారాయి. కానీ ప్రస్తుతం పెరిగిన చెట్లను కాపాడడం వదిలేసి విద్యుత్ తీగలకు అడ్డొస్తున్నాయని అడ్డంగా నరికేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. రాఘవపేట నుండి మెట్‌పల్లి వెళ్లే దారిలో ఇటీవలే రోడ్డు వైపు ఉన్న భారీ చెట్లను పెద్ద మొత్తంలో నరికి ఓ ప్రయివేట్ పరిశ్రమకు విద్యుత్ లైన్ వేశారు. అంతేకాకుండా నరికివేసిన చెట్లను ఆనుకుని తిరిగి మరల ఉపాధి హామీ సిబ్బందితో గుంతలు తవ్వి మొక్కలను నాటిస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు వాహనాలను ఆపుకుని మరీ నరికిన చోటే మళ్లీ పాతడమేంటని విమర్శలను గుప్పిస్తూ, ప్రజాధనం ఇలా దుర్వినియోగం అయితే ఎలా అని ముక్కున వేలేసుకుని వెళ్తున్నారు. ఏపుగా పెరిగిన చెట్లను కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అడ్డువస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులు, రైతులు అడ్డంగా నరికేస్తున్నారు. చెట్లను నరికివేసిన వ్యక్తులను గుర్తించి జరిమానాలు విధించాల్సిన పంచాయతీ కార్యదర్శులు చోద్యం చూస్తు, మాకేందుకులే అనుకుంటున్నారేమో తిరిగి అదే చోట గుంతలు తవ్వి చెట్లను నాటుతుండడం విశేషం. ఏదేమైనా ప్రజాధనం అధికారులు చేతులారా దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఇలాంటివి నిదర్శనంగా నిలుస్తున్నాయని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు మండల వ్యాప్తంగా నాటిన హరితహారం మొక్కల లెక్కలు తీస్తే అధికారుల పనితీరు బయటపడుతుంది.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన రజక నాయకులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నూతన మున్సిపల్ కమిష నర్ తిప్పరాజు రమేష్‌ను రజకసంఘం నాయకులు శనివారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రజకసంఘం మండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్,పట్టణాధ్యక్షుడు నిట్టూరి రాజేశం,వైస్ ప్రెసిడెంట్ నిట్టూరి అంజయ్య,ప్రధాన కార్యదర్శి దీపక్,కొత్తకొండ శ్రీనివాస్,తోటపల్లి సంతోష్,నిట్టూరి మైసయ్య,నిట్టూరి కృష్ణ,నిట్టూరి శ్రీనివాస్,చాతల శివ,బుత్కూరి శంకర్,నిట్టూరి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణామృత ప్రాసన పంపిణీ



**ప్రజాపక్షం/జమ్మికుంట:**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జియర్ స్వామి మంగళ శాసనములతో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆద్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 6 నెలల నుంచి 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు శనివారం 7 గంటల నుంచి స్వర్ణామృత ప్రాసన కార్యక్రమంలో 210 మందికి చుక్కలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వికాసతరంగిణి చీఫ్ కో ఆర్డినేటర్స్ బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, దేవాలయం ప్రధానాచార్యులు డింగరి హరికృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ట్రెజరర్ అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులు, మహిళా వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల 48 గంటల బంద్ విజయవంతం చేయాలి

### జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇంజనీరింగ్, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్ విద్యాసంస్థల 48 గంటల బంద్ జులై 3,4 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంపై ప్రభుత్వ వివక్ష కారణంగా రాష్ట్రంలో సుమారు రూ.8వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు అనేక రూపాలలో విజ్ఞప్తులు ఇచ్చినా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య, వివక్ష చర్యల మూలంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక పథకంగా ప్రచారం చేసుకుంటున్న ఓవర్సీస్ విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలు సైతం విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలో అశాస్త్రీయంగా పెంచిన ఫీజులతో విద్యార్థులపై తీవ్ర భారం పడిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. డొనేషన్ల దందా చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై స్పెషల్ విజిలెన్స్ బృందాలతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్‌లోని ఫీజు బకాయిల విడుదలతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో జార్జిరెడ్డి పిడిఎస్‌యు నాయకులు రత్నం నరేష్, శివ, రోహిత్, సాయి, రామ్, కిరణ్, విష్ణు తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీ బీ రాజ్ పల్లి గ్రామంనికి చెందిన మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య తన మామిడి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబాన్ని శనివారం తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు డాక్టర్ సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ పరామర్శించి ఆయన చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టర్ గా గ్రామంలో 10 లక్షల ఎస్ డిఎఫ్ ఫండ్ తో సీసీ రోడ్డు పనులు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడగా అట్టి బిల్లులు వెంటనే మంజూరు చేసి అతని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వా ని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న తాజా మాజీ సర్పంచ్ లు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో చేసిన పనులకి మేము బాధ్యులం కాదు అనీ మాట్లాడడం సరైన పద్ధతి కాదు. అప్పుడు మీరు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సర్పంచులు పాలక పక్షమా, ప్రతిపక్షమా, అనే సంబంధం లేకుండా మేము అధికారంలోకి రాగానే సర్పంచుల బిల్లులు చెల్లిస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ జడ్ పి టి సి గోస్కుల జలందర్, సింగిల్ విండో చైర్మన్ మాధవరావు, జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు తిరుపతి,బలభక్తులు కిషన్, మాజీ ఎం పి టి సి గోలి గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాష నాయక్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ధోనకొండ తిరుపతి, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక




**జాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అనయ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణమూర్తిగౌడ్ తెలిపారు. నిజామాబాద్ పట్టణంలో శనివారం నుంచి సోమవారం వరకు జరిగే పోటీల్లో అనయ్ ఆడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి అనయ్‌ను పాఠశాల ప్రిన్సిపల్ మహేంద్ర, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం అభినందించారు.

## దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరు

### టిడిపి పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్:** హైదరాబాదులోని మహాన్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన గుండాలు, రౌడీల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మీడియాపై దాడి హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు, దౌర్జన్యాలకు తావులేదన్నారు. ప్రజలు, సమాజం ఇలాంటి దాడులను ఆమోదించదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడులు చేసి భయానక వాతావరణాన్ని సృష్టించడం పిరికి పందల చర్యగా భావిస్తున్నామన్నారు. దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరన్నారు. దాడి చేసిన గుండాలు, రౌడీలు ఏ పార్టీకి చెందిన వారైనా వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఈ దాడి వెనుక ఎంతటి వారున్నా తక్షణమే అదుపులోకి తీసుకుని విచారించి కఠినంగా శిక్షించాలని కోరారు.

## పివి నర్సింహరావు జయంతి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**పివి నర్సింహరావు జయంతి సంధర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పివి దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఇంగ్లె రామారావు, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, గూడెపు ఓదెలు, మారెపల్లి ప్రశాంత్, గంగారం మహేష్, ధర్మకర్తలు గౌడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి మల్లయ్య, మ్యాడదా తిరుపతి రెడ్డి, మర్రి వీరారెడ్డి, బుర్ర రమేష్, బీనవేణి మహిపాల్ యాదవ్, ఆరె రమేష్ రెడ్డి, పిట్టల సతీష్ రెడ్డి తదితరులున్నారు.

## ప్రజా పంపిణీ బియ్యంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### తహసీల్దార్ వర ప్రసాద్



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత బియ్యంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వర ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి, డబ్బా గ్రామాలలో శనివారం రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రెండు గ్రామాలలోని రేషన్ షాపులలో తహశీల్దార్ వర ప్రసాద్ షాపులలో ఉన్న బియ్యాన్ని, రిజిస్టర్, తూకం యంత్రాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వరకు ప్రభుత్వం పేదలకు మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి అందిస్తున్నదని, రేషన్ వినియోగదారులు తీసుకోవాలని సూచించారు. రేషన్ డీలర్లు రేషన్ వినియోగదారుల నుండి షాపులోనే తక్కువ ధరకు తీసుకుని ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు తమ దృష్టికి వస్తే రేషన్ షాపు డీలర్ రద్దు చేస్తామని తహశీల్దార్ వర ప్రసాద్ హెచ్చరించారు. తహశీల్దార్ వెంట డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# గడ్డిమందుపై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలి

హెచ్ఆర్‌డిఎ కరీంనగర్ శాఖ కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పారా క్వాట్ హెర్బి సైడ్ (గడ్డిమందు)పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని హెల్త్‌కేర్ రిఫార్మ్ డాక్టర్స్ అసోసియేషన్(హెచ్ఆర్‌డిఏ) కరీంనగర్ శాఖ, డాక్టర్స్ అగెన్స్ట్ పెరాక్విడ్ పాయిజన్ (డిపిపి) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. పారా క్వాట్ అత్యంత విషపూరితమైన ఔషధమని, 10 15 మి.లీటర్లు తాగినా మృతి సంభవిస్తుందని, వేగంగా గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల్ని దెబ్బతీసి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీస్తుందన్నారు. ఈ గడ్డి మందు తీసుకుని దేశంలో చాలా మంది అత్యంత సాధారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దీనికి విరుగుడు మందు లేకపోవడం కారణంగా 50 నుంచి 90 శాతం వరకు రోగులు మృత్యువాత పడుతున్నారని వాపోయారు. ఈ గడ్డి మందు పొలాలపై వేసే క్రమంలో తెలియకుండానే రైతుల ఊపిరితిత్తుల్లోకి వెళ్లి తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. పారాక్వాట్ ఉత్పత్తి, అమ్మకాలు, నిల్వలు, వినియోగంపై తక్షణ నిషేధం విధించాలని కోరారు. మార్కెట్‌లో ఉన్న స్టాక్‌ను వెనక్కి తీసుకుని సురక్షితంగా నిర్వీర్యం చేయాలన్నారు. పారా క్వాట్ అమ్మకానికి కనీస వయస్సు 18 ఏళ్లు నిర్ణయించాలని, రైతులకు సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డీలర్లు విక్రయ రిజిస్టర్ నిర్వహించాలని, ఆధార్, భూమి పాస్‌బుక్ చెక్ చేయాలన్నారు. మానసిక సమస్యలు ఉన్న వ్యక్తులకు విక్రయం చేయకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పారా క్వాట్ విష ప్రయోగాలను పర్యవేక్షించేందుకు పాయిజన్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ విష పదార్థాన్ని యూరప్,బ్రిటన్, బ్రెజిల్, చైనా, శ్రీలంక, దక్షిణ కొరియా లాంటి దేశాలు ఇప్పటికే నిషేధించాయని తెలిపారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డిఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డా.బండారి రాజ్‌కుమార్(తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్), ఉపాధ్యక్షుడు డా.పి.గౌతమ్, ప్రధాన కార్యదర్శి డా.జీఎస్ శరణ్‌లు పాల్గొన్నారు.

## చిన్నారికి పుస్తకాలు అందజేసిన రిటైర్డ్ ఉద్యోగి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** తండ్రి లేని చిన్నారికి రిటైర్డ్ ఉద్యోగి పాఠ్యపుస్తకాలు అందజేసి అండగా నిలిచారు. కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని శారదా విద్యానికేతన్ స్కూల్‌లో చదువుతున్న దూస రంజిత్‌కు అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఈ వేముల మల్లేశం మానవతా దృక్పథంతో సహాయం చేసి ఉదారత చాటుకున్నారు. చిన్నారికి రూ.3వేల విలువైన పుస్తకాలు కొనుగోలు చేసి అందజేశారు. తండ్రి మరణానంతరం తల్లి దూస నిర్మల ఇంటి వద్దే ఉంటూ చిన్న చిన్న పనులు చేస్తూ కొడుకును చదివిస్తోంది. కార్యక్రమంలో సామాజికవేత్త, ఆదర్శ రైతు చిట్కూరు శ్రీనివాస్, పెంటి రాజమౌళి, పెంటి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు మూర్తి, మునీందర్, సత్యం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాఢమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా రెండోరోజు శనివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి ఆలయ పూజారులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ఎస్‌పిని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గీతను బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు తెలు రాజు, నాయకులు బండారి వెంకటేష్ , బాదినేని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానం ఆదేశిస్తేనే అక్రమ నిర్మాణాలు కూలుస్తారా?



**ప్రజాపక్షం / మెట్‌పల్లి :** పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 1,6,10,11,12, వార్డుల్లో రోడ్లు మురికి కాలువ నాళాలు కబ్జా చేసి జాతీయ రహదారులపై, ప్రధాన కూడలి వద్ద అక్రమ నిర్మాణాలు చేస్తున్న పట్టణ ప్రణాళిక అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.పట్టణంలో 4వ వార్డులో రోడ్డును ఆక్రమించి ర్యాంప్ నిర్మాణం పై మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదుదారుడు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ కు గౌరవ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేశారు. రోడ్డు పై నిర్మించిన ర్యాంప్ ను ఎంఫోర్స్మెంట్ బృందం తొలగించారు. ఈ అక్రమ నిర్మాణాలపై గౌరవ న్యాయస్థానానికి వెళ్తేనే చర్యలు తీసుకుంటారా...? పలు వార్డులో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలపై విచరణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలుర సంక్షేమ వసతిగృహంలో వైద్య శిబిరం




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల బాలుర సంక్షేమ వసతిగృహంలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని బాలురకు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ తదితర వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పద్ధతులను వివరించారు. సూపర్‌వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సాజిదా పర్వీన్, ఆశా కార్యకర్త లక్ష్మి తదితరులున్నారు.

## పోచమ్మ గుడుల వద్ద పారిశుద్ధ్య పనులు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల పట్టణంలోని 4,10,23,29 వార్డులలో లింగంపేట పోచమ్మ బోనాల సందర్భంగా వివిధ పోచమ్మ గుడిల వద్ద జగిత్యాల పురపాలక కార్యాలయ పారిశుద్ధ్య సిబ్బందితో గుడి పరిసరాలను కమిషనర్ స్పందన ఆదేశాల మేరకు శుభ్రం చేయించడం జరిగిందని సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చంద్రశేఖర్, వెంకటరమణ, జవాన్లు, సిబ్బంది పాల్గొని పారిశుద్ధ్య పనులు చేయించాడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

టిజెయాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుల సమావేశం




**ప్రజా పక్షం / మెట్‌పల్లి :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి తెలంగాణ జన సమితి పార్టీ సత్తా చాటుతామని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, జిలాల అధ్యక్షులు శనివారం మెట్ పల్లి పట్టణంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పక్షాన ప్రొఫెసర్ కోద ండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీతో అలయన్స్ లో గాని ఒంటరిగా గాని పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా. ఉద్యమ కారులుగా తెలంగాణ జన సమితి పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషి తీరును తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల కరీంనగర్, ఆదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, జిల్లాల నాయకులుపాల్గొన్నారు.

## సురభి కాన్వెంట్‌లో గోరింటాకు సంబరాలు



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం మధురానగర్‌లోని సురభి కాన్వెంట్ హైస్కూల్‌లో ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఆషాడమాసంలో వర్షాలు కురవడం వల్ల శరీరంలో ఉన్న వేడిని తగ్గించేందుకు గోరింటాకు ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల కరెస్పాండెంట్ వీరేశం పేర్కొన్నారు. విశిష్టమైన ఆషాడమాసంలో మహిళలు ప్రకృతి ఒడి అందాన్ని ఆస్వాదించాలనుకుని గోరింటాకు పెట్టుకుని ఆనందాన్ని పొందుతారన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ తిప్పరాజు రమేష్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ను శనివారం శివపల్లిలోని ఎమ్మెల్యే ని వాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుల్తానాబాద్ కమిషనర్ రమేష్ ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చాలు అందించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని పలు విషయాలపై ఎమ్మెల్యే కమిషనర్ తో చర్చించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాలు కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ రోజు రోజుకు బలపడుతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకుడు వోద్నాల రామారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో జన సేన క్రియాశీలక సభ్యత్వాల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న సభ్యులకు ఐడి కార్డు పవన్ కళ్యాణ్ సందేశ పత్రాన్ని సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల వీరేంద్ర చారి, గొట్టి పదత రాజ్, రంజిత్, శశి, అనిల్, సురేష్, సాయి కృష్ణ, అభినవ్, రహీం, సాయికుమార్, వెంకటేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల కల సహకారం



**ప్రజాపక్షం/ముథోల్:**కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల కలసహకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్ అన్నారు.శనివారం ముథోల్ మండలంలోని అష్ట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్ వేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకాలు లేకుండా నిర్మించడం జరుగుతుందని హామీనిచ్చారు.నిరు పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్,మీనాజ్,పల్లె గంగాధర్,ఇందరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన పోటీ



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో ఇటీవల మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినచిత్రలేఖనం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఈరోజు పోలీస్ శాఖ తరపున సర్టిఫికెట్లు,మెడల్స్ ప్రదానం చేశారు.ఈ పోటీలో జయకృష్ణ ప్రథమ బహుమతిని,హిందూ ద్వితీయ బహుమతిని,సాయి చరణ్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు.నిర్మల్ రూరల్ ఎస్.ఐ లింబాద్రి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుపాల్గొన్నారు.మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఈ నెల 30వ తేదీన మినీ జాబ్ మేళా

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 30వ తేదీన ఉదయం పదిన్నర గంటలకుమినీ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసి సంస్థ నందు 40 ఫార్మసిస్టు, 20 ట్రైనీ ఫార్మసిస్టు, 30 ఫార్మా అసిస్టెంట్, 10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ పోస్టులకు గాను హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాలలో పని చేసేంధుకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిఫార్మసి, బిఫార్మసి, డిగ్రీ అర్హత కలిగిన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు సకాలంలో మినీ జాబ్‌మేళాకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8247656356 నంబర్‌కు సంప్రదించాలని ఈ అవకాశాన్ని అసక్తి అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:**కాగజ్‌నగర్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జీడిచేను పాఠశాల విద్యార్థులకు సిర్పూర్ పేపర్ మిల్లు స్వర్న స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శశిధర్ రెడ్డి సీజనల్ వ్యాధులపై, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నీరు, ఆహారం, పరిసరాలు కలుషితం కావడం వలన విరేచనాలు,టైఫాయిడ్, కామె ర్లు, తదితర అంటు వ్యాధులు వస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన నీరు, శుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. జ్వరాలు రాకుండా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రలు తీసుకోవాలని, బాల బాలికలు విద్యార్థి ద శ నుండే ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ బృందం సభ్యులు శివ, వైద్య సి బ్బంది ,ప్రధానోపాధ్యాయుడు,లావణ్య,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వ సహకారం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**ఆయిల్‌ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం తోంభై శాతం సబ్సిడిని అందజేస్తుందని ఎంపిడివో గంగుల సంతోష్ కుమార్ అన్నారు,శనివారం నాడు మండలంలోని గోన్‌గొప్పులలో లౌడ్యా రాందాస్ వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ,ఉధ్యాన అధికారులతో కలిసి ఆయల్‌ఫాం మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్ఎంఈవోఓపి పథకం ద్వారా సబ్సిడిలు అందజేయడం జరుగుతుందన్నారు.రైతులు ఒక ఏకరానికి వెయి రూపాయల డిడిజిల్లా ఉధ్యానశాఖా పేరున డిడి కట్టినట్లయితే తోంభైవాతం సబ్సిడి కింద యాభై మొక్కలను అందజేస్తారని తెలిపారు.ఆయల్‌ఫాంలో అంతర పంటలుగా మొక్కజోన్న,పసుపు,కూరగాయలు,సోయ తదితర పంటలను సాగు చేసినట్లయితే ప్రతి సంవత్సరం 4200రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం వేస్తుందన్నారు.డ్రిప్ సిస్టంను ఎస్సి,ఎస్టి రైతులకు వందశాతం,ఐదెఎకరాలు ఉన్న రైతులకు తోంభైశాతం,ఐదెఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులకు ఎనభైశాతం సబ్సిడి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య,ఉధ్యా అధికారి రోహిత్,ఎఈవో మౌనిక,సెక్రెటరి శ్రీనివాస్,రైతులు బోజాగౌడ్,ప్రియూనిక్ సంస్థ ప్రతినిధులుసాయికిరణ్,నాగేష్ తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకోకసారి రక్తదానం చేయవచ్చు




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ మూడు నెలలకోకసారి రక్తదానం చేయవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ అన్నారు. జమలాల్‌పూర్ విఠల్‌వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం దివంగత జర్నలిస్ట్ విఠల్ వ్యాస్ 5వ వర్ధంతి సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, డాక్టర్ ధన్‌పాల్ వినయ్, డాక్టర్ సందీప్‌రావు హాజరై మాట్లాడారు. రక్తదానం అవశ్యకతను వివరించారు. రక్తదానం పట్ల ఉన్న అపోహాలను తొలగించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం ప్రాణాదానంతో సమానమన్నారు. కార్యక్రమంలో శేఖర్, గంగాదాస్, సంజీవ్, బాలాజీ, శ్రీకాంత్, సుభాష ఈశ్వర్, కీర్తి, సాయిప్రసాద్, మధుసూదన్, మధు, సాంబయ్య, నారాయణ, దయాకర్‌గౌడ్, గోవిందరాజు, సందీప్, గౌతం, సంజీవ్, ఆనంద్, సందీప్, రాజా, రాహుల్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పసుపు బోర్డు కేంద్ర కార్యాలయ ప్రారంభం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**పసుపు రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు కేంద్ర కార్యలయ ప్రారంభోత్సవానికి వస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలు ,రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఆరే రవింధర్ కోరారు.శనివారం నాడు మండలంలోని బాబాపూర్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జీ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల ప్రకారం బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షునిగా హాకీంను ఎన్నుకన్నాట్లు తెలిపారు.కులమతాలకు అతీతంగా బిజెపి పార్టీ ఉంటుందనడానికి హాకీం నియామకమే నిదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శి రామకృష్ణ,బిజెపి నాయకులు అన్వేష్,నవతేజ్,దేవేంధర్,రాకేష్,దేవా తదితరలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

**ప్రజాపక్షం/ మంచిర్యాల :**రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదనకరంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ వాపోయారు. గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని కూడా ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సి 4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరుణాకర్ మాట్లాడారు. పత్రిక, మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధింపులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టుల ముద్రవాతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం తగ్గేలా చూస్తామనేని హామీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించను కరుణాకర్ వెల్లడించారు.

కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరి సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది.

## భళా ! చిన్నారి నృత్య కళ..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారి ప్రదర్శన ఆకట్టుకుంది.నిర్మల్ పట్టణానికి చెందిన నాంపల్లి అనిత సాయిసాగర్ దంపతుల కూతురు వైష్ణవి ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ నంప్థ మూడవ తరగతి చదువుతూనే ఏలేటి అంజలి రెడ్డి,నవ్య వద్ద నృత్య కళలో శిక్షణ తీసుకుంది.శుక్రవారం రాత్రి తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అత్యద్భుతమైన నృత్యంతో అలరించిచింది.చిన్నారి నృత్య ప్రదర్శనలో ఎన్నో అవార్డులు పొదడం గర్వకారణంగా ఉందని ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పివి జయంతి

**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్‌లో భారత మాజీ ప్రధాన మంత్రి, ఆర్థిక సంస్కరణల పితామహుడు, బహుభాషా కోవిదుడు, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుపుకున్నారు. విద్యార్థులు లెక్చరర్‌లు ఆయనకునివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజ్‌కుమార్, పరిపాలన అధికారితులసీరాం,జాతీయసేవాపథకంప్రోగ్రామ్‌ఆఫీసర్‌లక్ష్మ ణశా స్త్రి, విభాగాధిపతులుఅధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులుపాల్గొన్నారు.

## డిఎస్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ నుంచి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షలుగా రెండు పర్యాయాలు పనిచేసి తన పిసిసి అధ్యక్షులుగా ఉన్న తరుణంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చిన డి. శ్రీనివాస్ ప్రజలందరికి సుపరిచితుడు డిఎస్‌గా నిజామాబాద్ ప్రజల హృదయాల్లో నెలకొన్న స్వర్గీయ డి. శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ విగ్రహాన్ని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు చౌరస్తాలో ఏర్పాటు చేశారు. డిఎస్ స్వతాహాగా కాంగ్రెస్ వాది అయినా తన చిన్న కుమారుడైన ధర్మపురి అరవింద్ భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ లోక్‌సభ సభ్యులుగా రెండు పర్యాయాలు గెలుపొంది నిజామాబాద్‌కు పసుపు కేంద్రం తెచ్చిన ఘనత సాధించి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో విగ్రహావిష్కరణ చేయడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు.

## ద్విచక్ర వాహనం వేలం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో గల ఒక ద్విచక్ర వాహనాన్ని ఈ నెల 30వ తేది సోమవారం ఉదయం 11గంటలకు ఒక టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం స్క్రాప్ గా ఉన్న ద్విచక్ర వాహనాన్ని వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ గుండప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు డిపాజిట్ గా వెయ్యి రూపాయలు చెల్లింఇ వేలం పాటలో పాల్గొనవచ్చని సిఐ గుండప్ప తెలిపారు.

## బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న బాలికలు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ విజ్ఞప్తి చేసిన మేరకు ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ కలెక్టర్‌కు, ఎస్సీ సంక్షేమశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరబోయే ఎస్సీ బాలికలకు నిజామాబాద్ పట్టణంలోని నాందేవ్‌వాడ ప్రాంతంలో ఎస్సీ వసతి గృహంలో వసతి కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మొదటి సంవత్సరం విద్యార్థులు కళాశాలలో హాస్టల్ వసతితో పాటు అడ్మిషన్ పొందవచ్చని అడ్మిషన్ పొందగోరు విద్యార్థినులు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత..



ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులకు లక్ష 15 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ ఫలాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,సీనియర్ నాయకులు రాజు రెడ్డి,నాయకులు ఎండి సద్దాం, ఆశోక్,సింగారవు స్వామి,తదితరులున్నారు.

## తులం బంగారం హామీ ఏమైంది:ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బైంసా:కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల హామీలో ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం కానుకగా ఇస్తానన్న హామీ ఏమైందని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ విమర్శించారు.కుబీర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.మొత్తం 85 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బిజెఎల్పీ నేత



ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్,సారంగాపూర్,నర్సాపూర్,దిలావర్‌పూర్,సోన్,మామడ,లక్ష్మణచందా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులు వివిధ అనారోగ్య కారణాలతో సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా వారికి రూ.15 లక్షల చెక్కులు మంజురయ్యాయి.ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ భరోసా నీస్తామన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పంచాయతీ కార్యదర్శులకు సామర్థ్య నిర్మాణంపై శిక్షణ

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు...



ప్రజాపక్షం/మంచిర్యాల : ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదులు విభాగం, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కుల గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంచిర్యాల శిక్షణ కేంద్రంలో పంచాయితీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మెరుగైన స్థానిక పాలన కోసం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకత, గ్రామసభ బలోపేతం, మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయితీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత, బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రెండు రోజు ల శిక్షణలో సమాచార హక్కు చట్టం 2005, పంచాయితీ కార్యదర్శి పాత్ర, మహిళా గ్రామసభలు, మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలు వంటి పలు అంశాలపై వివరించడం జ రిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్స్ ఎండి అజ్మత్ ఆలీ, వి.శ్రీనివాస్, జి. శ్రీనివాస్, ఎన్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : భారతీయ జనతా పార్టీ ఆదర్శ నాయకుడు, జన సంఘం పార్టీ స్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్థంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జాతీయ పార్టీ వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు తుల మధుసూధన్ ఆధ్వర్యంలో కాలేజీ రోడ్‌లో ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముల్కల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ, జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జి వర్థంతి సందర్భంగా వారి ఆశయాలు, దేశం కోసం చేసిన త్యాగాలు, ముఖర్జి జాతీయ విధానం, దేశభక్తి దేశ విభజన సమయంలో స్పందించిన తీరు ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అన్ని రకాల కార్యక్రమాలు తీసుకుని ప్రజల వద్దకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు తుల మధుసూధన్‌రావు మాట్లాడుతూ, శ్యాంప్రసాద్ ముఖర్జి వర్థంతి సందర్భంగా మొక్కలు బాధ్యతగా నాటుతున్నామని మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడటమే కాకుండా వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చన్నారు. ఇప్పటికే మన ప్రాంతమంతా విపరీతమైన కాలుష్యంతో నిండి ఉందని దాని నుండి మనకు మనం రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు , అన్ని వర్గాల ప్రజలు ఒక ఉద్యమంగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు మున్నారాజా సిసోడియా, సీనియర్ నాయకులు గోలి రాము, లింగన్నపేట విజయ్‌కుమార్, ఆఖుల అశోక్‌వర్ధన్, రాపోలు పభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# భర్త మృతిపై భార్య అనుమానం...

ప్రజాపక్షం/ఎడపల్లి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాకు లేబర్ పనికి వెళ్లిన భర్త మృతిపై భార్య అనుమానం వ్యక్తం చేసింది. ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన గుంత లక్ష్మి అనే మహిళ తన భర్త గుంత గంగారాం అనుమానస్పద మృతి చెందాడని ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం జూన్ 15న జరపతి సాయి కుమార్ అనే వ్యక్తి తన భర్త గుంత గంగారాం, అలాగే పిస్క బుచ్చయ్యలను శ్రీకాకుళం జిల్లాకు పని నిమిత్తం తీసుకెళ్లాడని, గంగారాం కల్లుకు అలవాటు ఉన్నందున, అక్కడ అది లభించకపోవడంతో మతిస్థిమితం తప్పి ప్రవర్తించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో జూన్ 26న వారు నిజామాబాద్ చేరుకున్నారని జరపతి గంగారాం నుంచి లక్ష్మి కి మరో ఫోన్ వచ్చింది. అదే రోజు సుమారు సాయంత్రం 3గంటలకు, గుంత గంగారాం, పిస్క బుచ్చయ్య ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత, గంగారాన్ని ఇంట్లో పడుకోబెట్టారు. సాయంత్రం పని నుంచి ఇంటికి తిరిగి వచ్చిన లక్ష్మి, తన భర్త అప్పటికే మరణించి ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందింది. వెంటనే మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని లక్ష్మి తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్..



ప్రజాపక్షం/ముధోల్ :సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన ముధోల్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అనంతరం గ్రామంలోని ఆయా ప్రధాన కాలనీలో వెళ్లి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు.వర్షాకాలం నేపథ్యంలో డయేరియా,డెంగీ తదితర విషజ్వరాలు అపరిశుభ్రత నీటి కలుషితం కారణంగా ప్రబలుతాయన్నారు.ఎక్కడా చెత్తకుప్పలు తాగు నీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా చూడాలన్నారు.వీధుల్లో షాపులు ముందు,డ్రెయినేజీల్లో చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్త వేసేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీకి సూచించారు.అదేవిధంగా నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్ వేయడం చేయాలని అన్నారు.వారానికి రెండు సార్లు డ్రైడేను చేపట్టాలన్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పరిశీలించి ఇప్పటివరకు ఏవైనా డెంగ్యూ మలేరియా తదితర విషజ్వరాలు నమోదయాయని వైద్యులు సాయిసువర్ధన్ అడిగి తెలుసుకున్నారు.ఈయన వెంట డీఎ ల్ పీతో సుదర్శన్,ఎంపీడీవో శివకుమార్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ముధోల్ ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/బైంసా :కుబీర్ మండలంలోని కుప్టీ,పార్డి(కె),డోడర్న గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ పథకం ద్వారా,రాష్ట్ర ప్రభుత్వ నిధులు ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.అర్హుడైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ఇల్లు మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,లబ్ధిదారులు,కార్యకర్తలు,గ్రామస్థులు,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని త్వరగా నిర్మించుకోవాలి :ఎంపిడిఒ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :ఇంటిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని ఎన్జీవోస్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌బాపు కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పునాది నుంచి బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత ప్రభుత్వ నిధులు రూ. లక్ష లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని, ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు విడతల వారీగా లబ్దిదారుల ఖాతాల్లోకి మొత్తం 5 లక్షలు నేరుగా జమచేయబడతాయని తెలిపారు. అంతకు ముందు ఆర్‌బాపు కాలనీ వాసులకు ఇంటింటి ఐదు మొక్కలు అందజేశారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఎంపిడిఒ వెంట ఎపిఒ చంద్రశేఖర్, కార్యదర్శి,ఫీల్డ్‌సహాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలపై అవగాహన ..

ప్రజాపక్షం/ముధోల్:మాదకద్రవ్యాల నిర్మూలనపై మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల అవగాహన ర్యాలీ చేపట్టారు.మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే వచ్చే అనర్థాల పైన విద్యార్థులు నయాబాది కాలనీలో నివాదాలు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మేరాజ్ మహబూబ్ మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మత్తు పదార్థాలను తీసుకున్నట్లయితే జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణ,శ్రీనివాస్, సురేష్,గణేస్,స్వరూప,శంషాద్దీన్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విఠలేశ్వరుని ఆలయంలో చోరీ..



ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని మహాగాం గ్రామంలో విఠలేశ్వర ఆలయంలో శనివారం చోరీ ఘటన వెలుగు చూసింది. ఉదయం వేళలో భక్తులు దర్శనానికి నిమిత్తం వెళ్లగా,తాళం పగిలి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,దర్యాప్తును ప్రారంభించారు. కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశారు.

# 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిసి సదస్సు



ప్రజాపక్షం/జన్నారం:జూన్ 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే బిసి సదస్సును విజయవంతం చేయాలని బిసి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బిసి సంఘం నాయకుడు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,ఈ సదస్సుకు మాజీ ఐఎఎస్ అధికారి, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు హాజరవుతారు. బిసి వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను సాధించి సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి తదితర పదవులను దక్కించుకోవాలని అన్నారు. బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కదార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా బిసి కేయూపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, బాదంపల్లి మాజీ ఎంపిటిసి కాసెట్టి రాజన్న, జన్నారం మండల బిసి సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, బిసి పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, బిసి సీనియర్ నాయకుడు భాస్కర్ రాజు, ఇప్ప చంద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె

సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె. రాజేందర్



ప్రజాపక్షం /వాంకిడి:జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె. రాజేందర్ పిలుపునిచ్చారు. వాంకిడి మండలంలోని హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం వాటి అమలుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలయితే కార్మిక సంఘాల ఏర్పాటుపై నియంత్రణ వస్తుందని, కార్మిక హక్కులు హరించబడతాయని, జీతాల పెంపుదల కోసం జరిపే సమిష్టి బేరసారాల శక్తి బలహీనపడుతుందని తెలిపారు. అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధిపై గ్యారంటీ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పరిస్థితిని సమీక్షించిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు జులై 9న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మేందర్, సుధాకర్, లాలు, ధవలత్,హమాలీ కార్మికు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన

రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం



ప్రజాపక్షం/ నస్పూర్ :ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా హరీష్ రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా సులేమాన్, టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ.ఈ. నరసింహారావు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని, త్వరలో విద్యాబోధన కొరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు ఒప్పంద పద్ధతిన ఇతర పోస్టులలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న పోస్టులను అవసరం ఉన్న మేరకు భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల, మాతా శిశు కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న మాతాశిశు ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి వార్డులు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :అసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి అంకుశాపూర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన ఆమె, గదులు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతులపై సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో వసతులు కల్పిస్తున్నాం. త్వరలో బోధన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించనున్నాం. ఒప్పంద పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బందిని నియమించే ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని, విద్యార్థుల వసతి గృహాలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ, వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం పూర్తిచేస్తాం. ఒకే ప్రాంగణంలో విద్యార్థులకు వసతి కల్పించేలా వసతి గృహ నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వారు డయాలసిస్ కేంద్రం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ గదులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న గదుల పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పేకాటలో ముగ్గురి అరెస్ట్, నలుగురు పరారీ



ప్రజాపక్షం / జన్నారం :జన్నారం మండలం చింతగూడ శివారులో పేకాట ఆడుతున్నారని తెలిసిన సమాచారం మేరకు పోలీస్ అధికారులు దాడి చేశారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్ఐ అనూష తెలిపారు. శనివారం సాయంత్రం చింతగూడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమ్మదగిన సమాచారం ఆధారంగా ఎస్ఐ గొల్లపల్లి అనూష సిబ్బందితో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి రూ.10,600 నగదు, 52 పేక ముక్కలు సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల సమయంలో దండేపల్లి మండలానికి చెందిన మహేష్, రాజంపేటకు చెందిన మెంగని శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతోపాటు, భూతులు తిట్టి బెదిరించారని, వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ, విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది రమేష్, రవీందర్, రాజేష్ పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి తల్లికి ఎమ్మెల్యే హరీష్ బాబు పరామర్శ

లక్ష రూపాయల చెక్కు అందజేత

ప్రజాపక్షం /పెంచికల్‌పేట్ :యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేయకూడదని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి ఉసిగొల్పిన వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎంఎల్ఎ హరీష్ బాబు అగర్ గూడకు వెళ్లి రాజశేఖర్ తల్లి తుమ్మిడ లక్ష్మిని పరామర్శించి, లక్ష రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ యువత మనోవేగాలతో అప్రూవిదతగా ఆత్మహత్యకు పాల్పడకుండా జీవితాన్ని ముందుకు నడిపించాలన్నారు. తల్లిదండ్రుల ఆశల్ని చిద్రం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పారాక్విట్ అనే గడ్డి మందు వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, దుకాణాల్లో ఈ విష పదార్థం సులభంగా లభ్యమవుతోందని, దీన్ని తాగితే నూటికి నూరు శాతం మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. దీనిని తాను అసెంబ్లీలో ప్రస్తావించానని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గడ్డి మందును నిషేధించాలంటూ డిమాండ్ చేశానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాపక్షం /ఆసిఫాబాద్:జిల్లాలోని ఎంబిసి. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం ఉచిత శిక్షణ కల్పించనున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ నైపుణ్యాలపై నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నాం. శిక్షణకు అర్హులైన అభ్యర్థులు 21 నుండి 30 సంవత్సరాల వయస్సులో ఉండాలి. వారు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలని తెలిపారు. దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (ఎంబిసి. 36 కులాలకే పరిమితం), ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థులు జులై 12లోగా tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, దరఖాస్తు ప్రింట్‌అవుట్‌తో పాటు అవసరమైన పత్రాలను జులై 14 సాయంత్రం 5 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజనం, వసతి సదుపాయం కల్పించనున్నామని తెలిపారు. జిల్లాలోని ఎంబిసినిరుద్యోగయువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించాలన్నా రు.

# రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



ప్రజాపక్షం/చింతలమానేపల్లి :ఖర్జెల్లి నుంచి గూడెం వరకు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు డిమాండ్ చేశారు. శనివారం చింతలమానేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వారు మాట్లాడుతూ, గతంలో కొందరు నాయకులు లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డుకు శ్రమదానం చేశారని చెప్పారు. కానీ చిన్నపాటి వర్షానికే రోడ్ పూర్తిగా బురదమయమై ప్రయాణానికి అనర్హంగా మారిందని అన్నారు. ప్రస్తుతం బాధ్యతలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోతే వారం రోజుల్లోనే మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప సహాయంతో తామే రోడ్డు మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ రోడ్డుపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయని, బురద కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దుబ్బుల వెంకయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ నాజీమ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ డోకే రాజన్న, మాజీ ఎంపిటిసిలు జాబరి రాజన్న, డోకే నారాయణ, రామగోని నీలాగౌడ్, డోకే శీను, ఫణిందర్, గట్ల శంకర్, కవ్వాల సాగర్, విగ్నేష్, రౌతు దేవాజీ, బోరె చిన్నన్న పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి !

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇ.సొలియా కోరారు.నిర్మల్ ప్రాంతం పరిధిలో వదులుగా ఉన్న తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, వంగిన స్తంభాలు వంటి ప్రమాదకర పరిస్థితులను గమనించిన వెంటనే సంబంధిత అధికారులుసెక్షన్ ఆఫీసర్ (అసిస్టెంట్ ఇంజనీర్ ఆపరేషన్) లేదా గ్రామ స్థాయిలో ఉండే లైన్ మెన్‌కు తెలియజేయాలని ఆయన సూచించారు.సున్నా ప్రమాదాలే లక్ష్యం! విద్యుత్ ప్రమాదాలను నివారించి,జీరో యాక్సిడెంట్ లక్ష్యంలో భాగస్వాములు కావాలి అని సొలియా పిలుపునిచ్చారు.భారీ వర్షాలు,గాలి దుమారాల వల్ల విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే ఏఈలకు సమాచారం ఇవ్వాలని కోరారు.తడిగా ఉన్న స్తంభాలను ముట్టుకోకూడదని హెచ్చరించారు.ఇంటి వద్దద జాగ్రత్తలు..రైతులు అపరమత్తంగా ఉండాలి! విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రతగా ఉండాలని సూచించిన సొలియా,ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైర్లు ఎటువంటి అతుకులు లేకుండా,అలాగే ఇనుప రేకుల గుండా వెళ్లకుండా చూసుకోవాలని చెప్పారు. నాణ్యమైన వైరింగ్ వాడాలని,రైతులు స్విచ్ బోర్డులు/మోటార్ స్టార్టర్ల దగ్గర ఎర్తింగ్ వంటి భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. రైతులు,వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా కరెంట్ పనులు చేసుకోకూడదని తెలిపారు.సమస్యల కోసం 1912 కు కాల్ చేయండి! ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా, టిఎస్ఎన్‌పిడిసిఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇ.సొలియా కోరారు.

## వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించగలిగాం

### ఎస్‌సి కార్పొరేషన్ ఇడి దుర్గాప్రసాద్

ప్రజాపక్షం /కాసిపేట:వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించడంలో కాసిపేట మండలం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఎస్‌సి కార్పొరేషన్ ఇడి చాతరాజుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి, ధర్మారావుపేట గ్రామ పంచాయతీల రైతు వేదికలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరాస్యత మూల్యాంకన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన మండలమైన కాసిపేటలో వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేకంగా ముందడుగు వేశారు. ఈ విజయం మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిందని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తమ్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల యంత్రాంగం సహకారంతో 100 శాతం అక్షరాస్యతను సాధించగలిగామని, ఇందులో భాగంగా సహకరించిన గ్రామీణాభివృద్ధి, అంగన్వాడి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, దేవాపూర్‌సి మెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మండల తహసీల్దార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ కె. తిరుపతి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ , వ్యవసాయ అధికారి, ఏపిఎం,ఎంపీఈఓ ,డిఆర్పి పాల్గొన్నారు.

## ప్రేమిస్తున్నానని నమ్మించి, బెదిరించి యువతిపై లైంగిక దాడి

ప్రజాపక్షం/ఎడపల్లి:ప్రేమ పేరుతో మోసం చేసి, ఆపై వీడియోలతో బెదిరించి ఓ యువతిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన షేక్ ముజాహిద్(24) అనే యువకుడిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు దారులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు 2019లో నిజామాబాద్ లో తన చదువును నిలిపి వేసిందని, ఆమె తరచుగా ఎడపల్లిలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లేదని తెలిపారు. అక్కడ తన చిన్న చెల్లితో కలిసి అనీషా టైలర్స్ వద్ద బట్టలు కట్టించుకోవడానికి వెళ్లేది. ఈ క్రమంలోనే టైలర్స్ మేనల్లుడు షేక్ ముజాహిద్ బాధితురాలితో పరిచయం పెంచుకొని తన ఫోన్ నంబర్ ఇచ్చాడు. సుమారు రెండు సంవత్సరాలుగా బాధితురాలు తన తల్లి ఫోన్ నంబర్ ఉపయోగించి ముజాహిద్‌తో మాట్లాడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ముజాహిద్ బాధితురాలిని మాయమాటలతో బ్లాక్ మెయిల్ చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. భయంతో బాధితురాలు అతనితో మాట్లాడటం కొనసాగించిందని, సుమారు రెండు సంవత్సరాల క్రితం, ముజాహిద్ తన పుట్టినరోజు వేడుక పేరుతో బాధితురాలిని ఎడపల్లి గ్రామంలోని తన గెస్ట్ హౌస్‌కు పిలిచాడని, అక్కడ తప్పుడు వాగ్దానాలతో ఆమెను మోసం చేసి శారీరకంగా లైంగికంగా వేధించాడని ఫిర్యాదులో తెలిపారు. అంతేగాకుండా, ఆ చర్యలకు సంబంధించిన వీడియోలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడు. ఆ తరువాత ముజాహిద్ ఆ వీడియోలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడు. ఆ తరువాత, ముజాహిద్ ఆ వీడియోలను ఉపయోగించి బాధితురాలిని పదేపదే బ్లాక్ మెయిల్ చేస్తూ తన డిమాండ్లకు అంగీకరించకపోతే వాటిని వైరల్ చేస్తానని బెదిరించాడు.ఈ విషయమై మే 28న ఫిర్యాదు దారులు తన కుమార్తెను అడుగగా, జరిగిన సంఘటనలన్నీ వివరించిందని తెలిపారు. అయితే, ముజాహిద్ వల్ల తమ కుటుంబానికి, కుమార్తెకు ప్రమాదం ఉందని, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదును దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాపక్షం/బోధన్:నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త ఏందుగుల దత్తు కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ బాధ్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంకె ముజిబొద్దీన్ ఆధ్వర్యంలో ఏందుగుల దత్తు భార్య ఏందుగుల లక్ష్మికి చెక్కు అందచేశారు. పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ముజిబొద్దీన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తల కోసం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షల ప్రమాద బీమా ఎల్ఐసి చెల్లించారని నాడు తీసుకున్న సభ్యత్వం వల్లనే ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తలకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్ష్మన్, నాయకులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కడ్తా పేరుతో దోపిడి చేసి పంచుకున్నారు

### బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్

ప్రజాపక్షం/మోర్తాడ్:బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశాంత్ రెడ్డి హయంలో ప్రాథమిక సహకార సంఘాలన్నీ నిర్వీర్యమయ్యాయని, కడ్తా పేరుతో దోపిడి చేసి పంచుకున్నారని, రైతులకు అసౌకర్యం కలిగితే ఆ బాధ్యత ప్రశాంత్ రెడ్డిదే నని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆరోపించారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వీర్యం అయిపోయాయని తెలిపారు. పది సంవత్సరాలు కడ్తా పేరుతో రైతులను దోచుకొని దాచుకున్నారని ఇప్పుడు ఏమీ తెలియని సుద్దపూసల్ల ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని సొసైటీలు సహకార బ్యాంకుకు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయని ఆ బకాయిలను ప్రశాంత్ రెడ్డి కట్టించాలని తెలిపారు. సహకార బ్యాంకుకు సొసైటీలు బకాయిలు ఉండటం ద్వారా ఇప్పుడు ఎరువుల కోసం డబ్బులు కట్టించినా ఆ పాత బకాయిలనే బ్యాంకు కట్ చేసుకుంటుందని, దీనంతటికి బాధ్యత ప్రశాంత్ రెడ్డిదే నని ఆయన తెలిపారు. ప్రభుత్వం కావాల్సినంత ఎరువులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని దాదాపు 13వేల టన్నుల యూరియా నిజామాబాద్‌లోని గోదాములలో సరఫరాకు సిద్ధంగా ఉందని సొసైటీలు బకాయిలు ఉన్నందున నిబంధనల ప్రకారం సహకార సంఘాలకు కావాల్సినంత ఎరువులు రావడం లేదని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 9సొసైటీలపై విచారణ జరుగుతుంటే కేవలం బాల్కొండ నియోజకవర్గంలోని అందులో ఎనిమిది సొసైటీలు ఉన్నాయని ఇది చాలా సిగ్గుచేటు అని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ప్రశాంత్ రెడ్డి హయంలో పెద్ద ఎత్తున సొసైటీలలో అక్రమాలు జరిగాయన్న దానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఎవరో చెబితే విచారణ జరగదని 2/3 మేజారిటీ సభ్యులు లేదా 20శాతం మంది విచారణ జరపాలని కోరితేనే విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్ర బిందువు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :వ్యవసాయ రంగానికి ఇందూరు జిల్లా కేంద్ర బిందువు కాబోతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం ఇందూరు నగరంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందూరు పసుపు రైతుల దశాబ్దాల చిరకాల కోరిక పసుపు బోర్డును పట్టు వదలని విక్రమార్కుడిలా ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తానని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేశాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతుబిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకే దక్కుతుందన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతున్నాయన్నారు. ఇందూరు కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూరు వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేశాయని ప్రతిపక్షాల కళ్లు చెదిరిపోయేలా కేంద్ర హోమంత్రి, రాజకీయ చాణిక్యులు, పసుపు బోర్డు ఇందూరుకు రావటంలో కీలకపాత్ర పోషించిన మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఈనెల 29న ఆదివారం ఇందూరు జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహ సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి ఇందూరు జిల్లా ప్రజలందరూ ముఖ్యంగా రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రతిఒక్కరూ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బోధన్‌లో వైభవంగా జగన్నాథుని రథయాత్ర



ప్రజాపక్షం/బోధన్:జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శనివారం రాము ప్రభు ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథుని రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే హనుమాన్ ఆలయం వద్ద సుభద్ర జగన్నాథ బలభద్ర విగ్రహ ఉత్సవాలకి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర హనుమాన్ నుంచి ప్రారంభమై కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తాలో మహిళలు కోలాటాలతో నృత్యాలు చేశారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ పాతరోజులు వచ్చాయి

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల

ప్రజాపక్షం/భీమ్‌గల్:రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే తీసుకొస్తానన్న మార్పు ఇదేనేమో అని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.శనివారం నాడు ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో రైతులు యూరియా కోరకు చెప్పలను వరుసలో ఉంచడాన్ని తీవ్రంగా ఖండించారు.మహిళ రైతులు యూరియా కోరకు పడిగాపులు కాస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగానే వరుసలలో చెప్పులు,పాసుబుక్‌లు పెట్టె రోజులు మళ్ళీ వచ్చాయని ఎద్దేవా చేశారు,కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు రాజులాగ వచ్చి యూరియాను తీసుకెళ్లేవారని గుర్తు చేశారు.మళ్ళీ రైతులు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌గా జాదవ్ కృష్ణ



ప్రజాపక్షం/బోధన్:నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ మున్సిపల్ కమీషనర్ గా జాదవ్ కృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఉన్న మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుంచి బదిలీపై వచ్చి మున్సిపల్ కమీషనర్ గా జాదవ్ కృష్ణ శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## వేలాడుతున్న తీగలను సరి చేయాలి..



ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండలంలోని బోరిగం గ్రామానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని మానవ హక్కుల కమిషన్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్,ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితమే మండలంలోని లింగట్లలో ఒక వ్యక్తి విద్యుత్ షాక్‌తో చనిపోయిన సంఘటన అందరికీ తెలిసిందే మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని ప్రమాదపు అంచున పడి ఉన్న తీగలను సరిచేయాలని తద్వారా ప్రజలకు రక్షణ కల్పించే వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాథోడ్ గులాబ్ సింగ్,జాదవ్ ప్రవీణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.